ఆట పాట లాడు నలుగురిలో మాటలాడి చూడు మనసులతో

చెలిమి అల్లుకొని మనషులతో దారి పొడుగు పయనములో

దారి చూపిన నడకలతో ఆడి పాడి ఆడి పాడే

ఈ క్షణమన్నది నిజమే అయితే

చూడని రేపుని ఇపుడే కనమా అలవాటయితే ఈ ఉత్సవమే

మది మరి మరి కోరదా మరలా మరలా

చూసినదేదైన చూడనిపేపైన చూపుకి దొరికినదే కనువిందు అవదా

ఒకరికి పదుగురిగా కన్నది ఏదైనా విన్నది ఏదైనా పది పది అవదా

తెలుపుకొని నేను నా సంగతులేవో తెలుసుకో నేను నీ

గుసగుసలేవో అడగమని తెలుపమని

మనలో మనకే మనతో మనమై || ఈ క్షణ మన్నది నిజమే అయితే ||

ఉన్నది ఏదైనా ఉండేదే దైనా ఉండట మొక టేలే అద్భుతం అవదా

దూరం ఎంతున్న చేరేదేపుడైన మనమైనడిచినదే సగమై అవదా

కళ్ళలోనే దాగిన కలలను ఏవో మనసుగా తీరని కథలను ఏవో చూపమని చెప్పమని

మనలో మనకే మనతో మనమై || ఈ క్షణ మన్నది నిజమే అయితే ||

www.telugulyrics.org



Contributed By: chandrababu Naidu doopati